శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయలో అంతర్జాతీయ ప్రమాణాలు

- పేదలకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు అభినందనీయం: కేంద్ర మంత్రి

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆసుపత్రిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు ఉన్నాయని, ఇక్కడ నిరుపేద చిన్నారులకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయడం అభినందనీయమని కేంద్ర రోడ్డు రవాణ మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ ఆసుపత్రిని ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా నితిన్ గడ్కరీ మీడియాతో మాట్లాడుతూ గుండె, ఊపిరితిత్తులు తదితర అవయవమార్పిడి శస్త్రచికిత్సలు చెన్నై, హైదరాబాద్ లాంటి పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఇవి ఎంతో ఖర్చుతో కూడుకున్నవని అన్నారు. టీటీడీ ఆధ్వర్యంలోని ఈ ఆసుపత్రిలో ఇప్పటివరకు దాదాపు 1600 గుండె సంబంధిత శస్త్రచికిత్సలు ఉచితంగా చేశారని, దీన్ని భగవంతుని సేవగా అభివర్ణించారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేస్తున్న టీటీడీ యాజమాన్యానికి, ఆసుపత్రి డాక్టర్లకు అభినందనలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా అవయవమార్పిడికి సంబంధించిన డాక్టర్ల కొరత ఉందని, మరింత మందికి శిక్షణ అవసరమని చెప్పారు. ముందుగా ఆసుపత్రిలోని ఐసియు, ఔట్‌పేషెంట్ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, వార్డులను కేంద్రమంత్రివర్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, ఇఇ కృష్ణారెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి అనంతరం తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి శాలువతో సన్మానించి శ్రీవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఈవో వీరబ్రహ్మం, డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి తదితరులు పాల్గొన్నారు.

"జగనన్న సురక్ష"తో పండుగ వాతావరణం: మంత్రి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తండ్రి గర్వించే విధంగా పరిపాలిస్తున్న కొడుకని, "జగనన్న సురక్ష"తో పండుగ వాతావరణం నెలకొందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల, యువజన సంక్షేమం మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె .రోజా తెలి పారు. నగరి నియోజకవర్గం నగరి రూరల్ ఓజీ కుప్పం గ్రామంలో గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం సందర్భంగా జరిగిన సమావేశం లో మంత్రి మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి ఉండడం మన అందరి అదృష్టం అన్నారు. రాజకీయాల్లో గతంలో చూస్తే ఎన్నికలు వచ్చినప్పుడు వాగ్దానాలు చేయడం, ఎన్నికలు అయిపోయిన తర్వాత అరకొర చేసి మమ అనిపించే వారని ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి ఈ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతులకు గానీ మహిళలకు గాని విద్యార్థుల గాని ఆయన చేసిన సేవ ఎంత గొప్పదని తెలిపారు. ఆరోగ్య శ్రీ, ఫీజు రీఎంబర్స్ మెంట్, పావలా వడ్డీకి రుణాలు ఇలాంటివి మొట్టమొదటి తీసుకొచ్చింది రాజశేఖర్ రెడ్డి గారేనని అన్నారు ఈ రోజు పాదయాత్రలో తాను చూసిన, విన్న కష్టాలకి ఒక పరిష్కారం చూపాలని చిత్తశుద్ధిగా భావించి ఎన్నికల్లో హామీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. తాను ముఖ్యమంత్రి అయ్యేనాటికి చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసి కేవలం వంద కోట్లు మాత్రమే కాదు దాంట్లో 60 వేల కోట్లు ఇంకా అప్పులు చేయాల్సిన పరిస్థితిలో కూడా తప్పించుకునే అవకాశం ఉన్నా కూడా ఏ రోజున చేయకుండా ప్రతి ఒక్కరూ అందరూ మనల్ని నమ్మి తిరుగులేని మెజారిటీతో ముఖ్యమంత్రిని చేశారని దీనికి మనం ఎప్పుడూ అండగా ఉండాలని మనస్ఫూర్తిగా ఆయన అన్నారని చెప్పారు. కాబట్టే మంత్రిగా సంతకం చేసిన మొదటి రోజు నుంచే మీకు చెప్పిన సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారని, వేలాది కోట్ల రూపాయలు మీ అందరికీ కూడా ఎవరూ కూడా మిస్ కాకూడదు అన్న ఒక ఆలోచనతో సచివాలయం వ్యవస్థ తీసుకొచ్చారని వివరించారు. వాలంటీర్స్ ను పంపించి ఏ ఇంట్లో ఎంతమంది ఉన్నారు ఎవరెవరు ఏం సంక్షేమ పదానికి ఎలిజిబిలిటీ ఉందా అది మీ ఇంటి దగ్గర కనుక్కుని నెట్లో అప్లోడ్ చెసి వాటిని కూడా అందేలా చేశారని తెలిపారు. ఎందుకంటే గతంలో అందరికీ పెన్షన్స్ రావాలి అంటే జన్మభూమి కమిటీ లాంటి ఒక పనికిమాలిన కమిటీలు పెట్టి అర్హులైన వారికి అందకుండా ప్రభుత్వ పథకాలు మోసం చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు చూశామని ఎద్దేవా చేశారు. మనం ఒకసారి ముఖ్య మంత్రి అయిన తర్వాత అన్ని పార్టీల కతీతంగా, కుల మతాలకు అతీతంగా ప్రతి ఇంటికి కూడా సంక్షేమం అందిస్తున్నామని చెప్పా రు. తండ్రి గర్వించే విధంగా పరిపాలిస్తున్న కొడుకని నేను చెప్ప గలనని ఎందుకంటే రాజశేఖర్ రెడ్డి 60 సంవత్సరాలు ఆయన వయసులో ఎంతో తృప్తిని కలిగిస్తే, ఆ కీర్తి ఇంకా 60 సంవత్స రాలు ప్రజలు గుర్తుపెట్టుకునేలా కొడుకు జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. మీ రేషన్ కార్డు ప్రింటింగ్ గాని అలాగే మీకు ఫోన్ నెంబర్ ఆధార్ కార్డు లింక్ చేయడం కానీ ఇవన్నీ కూడా చేసుకోవడానికి ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా ఎవరికి లంచాలు ఇచ్చి పని లేకుండా జగనన్న సురక్ష అనే కార్యక్రమాన్ని పెట్టి అప్లోడ్ చేయించి ఈరోజు ఇక్కడ సభ పెట్టి అధికారులు అందరూ కూడా మీకు ఇవ్వడానికి రావటం అందరు కూడా పండుగ వాతావరణం లోకి రావడం చాలా సంతోషంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఎందుకంటే ప్రతి ఊర్లో ఎవరు ఏమి అడగక పోయినా అడిగిమరీ ఇస్తున్నారని అన్నారు. జగనన్న మీటింగ్ లో చెప్పిన వ్పుడు వెంటనే దానికి ఒక కార్యక్రమం చేయటం చూస్తున్నారని వివరించారు. అంటే తెలుగుదేశం పార్టీ వాళ్ళు మన వైఎస్ఆర్పి వాళ్ళని ఏం చేశారు ఏం సంక్షేమం చేశారు అంటారు నాకు అర్థం కాదు గాని మీరు ఆన్సర్ చెప్పాలి అంటే మీకు కూడా మీ సచివాలయం పరిధిలో ఏం జరుగుతుందో తెలియాలని తెలిపారు. మూడు పంచాయతీలు కలిపి ఒక సచివాలయం ఉందని, సచివాలయంలో దాదాపుగా 18 రకాల సంక్షేమ పథకాలు అమ్మఒడి, రైతు భరోసా, కళ్యాణమస్తు వంటివి అమలు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలకి మంచి డ్రెస్, మళ్లీ మంచి బూట్లు తినటానికి మంచి తిండి, కూర్చోటానికి డెస్క్ లతో పాటు ఇంగ్లీష్ మీడియం సిలబస్ తో పాటు ఈరోజు విదేశీ విద్య కూడా మీకు అందుబాటులోకి తీసుకు వచ్చి చదవాలనుకుంటే ప్రభుత్వమే భరించేలా విధంగా జగన్ మోహన్ రెడ్డి గారు చేస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో నాకు అనుభవం ఉందని అని చెప్పుకునే చంద్రబాబు నాయుడు ఒక మంచి హాస్పిటల్ కూడా లేకపోవడం వల్ల కరోనా సమయంలో మనం ఎంత ఇబ్బంది పడ్డామో మనం అందరం చూశా మని అన్నారు. జగన్ గారు ఇంటింటికి ఫీవర్ సర్వేలు పెట్టి మంచి టాబ్లెట్ గాని వాళ్లకి మంచి ట్రీట్మెం ట్ ఇచ్చి ఏవిధంగా కాపాడుకున్నారో తెలుసునని చెప్పారు. ఆరోగ్యం సీరియస్ అయితే చెన్నై హైదరా బాద్ బెంగళూరు హాస్పిటల్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ కింద కూడా పెట్టడం జరిగి ందని తెలిపారు. నగరి మండలంలో 651 సర్టిఫికెట్ లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సమావేశం లో నగరి మండలం ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచ్లు రాష్ట్ర డైరెక్టర్లు,కమిటీ చైర్మన్లు ప్రజా ప్రతినిధులు, స్పెషల్ ఆఫీసర్లు, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల తిరుపతి రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం ఉదయం శ్రీవారి దర్శన అనంతరం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం ఆలయా నికి కుటుంబ సమేతంగా చేరుకున్న కేంద్ర రోడ్ రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరి కి, టిటిడి ఛైర్మెన్ వై వి సుబ్బారెడ్డి, టిటిడి జెఈఓ వీరబ్రహ్మం తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి, ఆలయ సూరింటెండెంట్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి ముందుగా అమ్మవారి ఆలయ ధ్వజ స్తంభమునకు మొక్కిన అనంతరం శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించు కున్నారు. అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం పలకగా టి టి డి ఛైర్మెన్ తీర్థ ప్రసాదాలు అందించారు.

దేశమ్మ ఆలయ సింహ ద్వారబంధం ప్రతిస్థాపన మహోత్సవంలో మంత్రి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నగిరి నియోజకవర్గంలోని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల మరియు క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా నగరి గ్రామీణ మండలం టి.ఆర్.కండ్రిగ గ్రామంలోని శ్రీ దేశమ్మవారి ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా గురువారం నిర్వహించిన సింహ ద్వారబంధ ప్రతిస్థాపన మహోత్సవంలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి మంత్రి శ్రీమతి ఆర్.కె. రోజా వినతి మేరకు దేశమ్మ ఆలయ పునర్నిర్మాణం కోసం కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారు దేశమ్మ ఆలయ నూతన ద్వారబంధన ప్రతిస్థాపన మహోత్సవంలో వేద పండితులు గురువారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి మంత్రిగారిని ఆశీర్వదించి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజలు, పుణ్యాహవచనం మండపారాధన, కలశ అవాహనం నవరత్న స్థాపన వంటి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బాబు, ప్రజా ప్రతినిధులు స్థానిక ప్రముఖులు, వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కడివేడు జగనన్న సురక్షలో సర్టిఫికెట్ల పంపిణీ

విశాలాంధ్ర-చిల్లకూరు: జగనన్న సురక్ష కార్యక్రమం కడివేడు గ్రామంలో గురువారం యంపిడివో నిర్మలదేవి ఆధ్వర్యంలో జరిగింది. కమ్మవారిపాళెం సర్పంచ్ చిట్టేటి నారాయణ మాట్లాడుతూ ప్రియ తమ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందించి , ప్రజలకు అవసరమైన అన్ని ధ్రువపత్రాలు ఎలాంటి రుసుము లేకుం డా, కావాలని అర్జీలు ఇచ్చిన వారందరికీ అధికారులు వారి గ్రామాల్లో కి వెళ్లి గ్రామసభలో ప్రజా ప్రతినిధుల సమక్షంలో అందచేస్తున్నారని దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తిక్కవరం గ్రామంలో తాహాశీల్దారు శ్రీనివాసులు కార్యక్రమం నిర్వహించారు. జడ్పీటీసీ మన్నెం, ప్రజా ప్రతినిధులు, వలంటీర్లు, సచివాలయం సిబ్బంది, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలను వక్రీకరించి వాలంటీర్లను రెచ్చగొడుతున్నారు

పెద్దిశెట్టి ఇంద్రవర్ధన్

విశాలాంధ్ర - గూడూరు : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి వైసిపి పేటియం బ్యాచ్ వాలంటీర్లు రెచ్చగొడుతున్నారని గూడూరు పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పెద్ది శెట్టి ఇంద్ర వర్ధన్ వర్ధన్ అన్నారు. గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద గురువారం సాయంత్రం ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి జనసైనికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వాలంటీర్ వ్యవస్థతో సేకరించిన వ్యక్తిగత సమాచారం అసాంఘిక శక్తులకు చేరుతుందని ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ ప్రస్తావించారని, కానీ వైసీపీ నాయకులు వాలంటీర్లను తప్పుదోవ పట్టిస్తూ పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్, సాయి, శివ, వసంత్, అవినాష్, రాకేష్, మోహన్, శ్రీనాథ్, సనత్, ధనుంజయ్, వెంకటేశ్వర్లు, అచ్చి, షారుక్, కుమార్, వెంకటేష్, శివ, నాని, వరుణ్, జనసేన కార్యకర్తలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అవినీతిని ప్రశ్నిస్తే అరెస్టులా : జనసేన

విశాలాంధ్ర - గూడూరు : అవినీతిని ప్రశ్నిస్తే అరెస్టులా.. ఇదెక్కడి న్యాయమని జనసేన పార్టీ నాయకులు, చిరంజీవి యువత నియోజకవర్గ అధ్యక్షుడు సయ్యద్ నయీమ్ అన్నారు. గురువారం సాయంత్రం 60 మంది జన సైనికులతో కలిసి జన సేనాని పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం, అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా సీఎం జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం, రాస్తారోకో, ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధమవుతుండగా జన సైనికులను ఒకటవ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండు, మూడు గంటల అనంతరం జన సైనికులను విడిచిపెట్టారు. ఈ సందర్భంగా నయీమ్ మాట్లాడుతూ అవినీతిని ప్రశ్నిస్తే అరెస్టులు చేయించడం అన్యాయమన్నారు. వాలంటీర్ల ర్యాలీ, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమాలకు ఎటువంటి ఆటంకాలు కలిగించకుండా జనసేన పార్టీ చేపట్టిన నిరసనలను అడ్డుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జన సేనాని పవన్ కల్యాణ్ వాలంటీర్ వ్యవస్థను తప్పుపట్టలేదన్నారు. అయినా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నానా రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవినీతిలో కూరుకుపోయిన వైసీపీని రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. 2024లో పవన్ కళ్యాణ్ ను సీఎం చేసుకుంటామన్నారు. జన సైనికుడు కళ్యాణ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. వాలంటీర్లకు ఐదువేల రూపాయలు జీతం చాలదని తమ ప్రభుత్వం వస్తే పదివేల రూపాయలు ఇస్తామని ప్రకటించింది పవన్ కళ్యాణ్ అని గుర్తు చేశారు. సొంత నిధులు వందలకోట్లవ రూపాయలు రైతులకిచ్చిన ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కిందన్నారు. అటువంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తుంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించమన్నారు. ఇప్పటికైనా వాలంటీర్లు వాస.తవాలనం తెలుసుకుని మసలుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు, మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ నాయకులు శేషు రెడ్డి, షేక్ హసేన్, కుమార్, సూర్య, గూడూరు శివ, ఎస్కే. జాకీర్,సునీల్,కళ్యాణ్, రాజేంద్ర, దయాకర్, తిరుపతి, శేఖర్, కిషోర్, షేక్. షఫీ, కోటి పాల్గొన్నారు.

15వ సచివాలయంలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని 15వ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు పలు రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో ప్రజలకు కావలసిన ధృవీకరణ పత్రాలకు కార్యాలయాల చుట్టూ తిరిగేవారన్నారు. ప్రస్తుతం సచివాలయాల్లోనే ప్రజలకు అన్ని రకాల ధృవీకరణ పత్రాలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, వీటిపై ప్రజలందరూ ఎస్ఎంఎస్ లో తమ అభిప్రాయాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్, జయరాం రెడ్డి, దిలీప్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే ఆదర్శం... జగనన్న సురక్ష కార్యక్రమం: చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : దేశంలోనే ఆదర్శం.. జగనన్న సురక్ష కార్యక్రమం అని 2024 ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను ఉచితంగా అందజేసి తద్వారా ఉద్యోగాలకు, విద్యాసంస్థలలో ప్రవేశాలకు, ప్రభుత్వ పథకాలు అమలుకు దోహదం చేసే సర్టిఫికెట్లను అందజేసే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. చంద్రగిరి నియోజ కవర్గ పరిధిలోని ప్రజలకు రక్షణగా జగనన్న సురక్ష కార్యక్రమం నిలుస్తోందన్నారు. గురువారం రామచంద్రాపురం సచివాలయ పరిధిలోని నడవలూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సచివాలయ పరిధిలో నడవలూరులో 798 జగనన్న సురక్ష సర్టిఫికెట్లను దరఖాస్తుదా రులకు ఉచితంగా అందజేశారు. సర్టిఫికెట్లు అందుకున్న దరఖాస్తు దారులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం జగనన్న ఆలోచనలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగనన్న తన తండ్రి దివంగత మహానేత వైఎస్ఆర్ తరహాలో ప్రజల హృద యాల్లో చిరస్థా యిగా నిలిచిపోయేలా శ్రమిస్తున్నారని తెలిపారు. పేదలకు ఉపయుక్తమైన అనేక సంక్షే మ పథకాలను ప్రజలకు చేరువ చేశారు. ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చొరవ తీసు కున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్ నడవలూరు గణపతి రెడ్డి, కమ్మకండ్రిక సర్పంచ్ కాకర్ల వేణుగోపాల్ నాయుడు ,ఎంపిపి ఎ వి బ్రహ్మానంద రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, తిరుచానూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు కొట్టే చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల రాజేష్, వైఎస్ఆర్ సీనియర్ నాయకులు యోగానంద్ రెడ్డి డివిజనల్ అధ్యక్షుడు ముచ్చేలి భాస్కర్ రెడ్డి ఎంపిడిఓ మహమ్మద్ రఫీ, తాసిల్దార్ చిన్నవెంకటేశ్వర్లు,పిఓపిఆర్డి దేవిక, పంచాయతీ కార్యదర్శి సుకుమార్, వి ఆర్ ఓ ఎ విజయభాస్కరరెడ్డి తదితర అధికారులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్ : ఎమ్మెల్యే

విశాలాంధ్ర- సత్యవేడు:అణగారిన వర్గాల ఆర్థిక అభివృద్ధి కోసం సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు .గురువారం మండల పరిధిలోని రాజగోపాలపురం,కన్నవరం సచివాలయ ప్రాంగణంలో సర్పంచులు మధురాజు,జయంతి బాలకృష్ణ, మునిస్వామి అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్,ఆర్ఐ కిరణ్ కుమార్ పర్యవేక్షణలో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి మండల కన్వీ నర్ సుశీల్ కుమార్ రెడ్డి, సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ బాలాజీ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజగోపాలపురం సురక్ష క్యాంపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల లబ్ధి అందాలనేదే ప్రభుత్వ ఆశయమన్నారు.దీన్ని నూటికి నూరు శాతం నెరవేర్చడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.పథకాల లబ్ధి కూడా లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా జమ అయ్యేటట్లు నగదు బదిలీ ద్వారా సొమ్ము చెల్లిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ముఖ్యంగా గ్రామ వాలంటీర్లు చేయూత,ఆసరా,అమ్మ ఒడి,ఈబీసీ నేస్తం తదితర పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,ఎంపిటిసి ధనలక్ష్మి గురునాథం,బందెల సురేష్,చిన్న, ఎస్సై శ్రీకాంత్ రెడ్డి,ఎంఈఓ రవి, రెవెన్యూ డిటి రవిచంద్రబాబు,ఉపాధి ఏపీవో కృష్ణయ్య, విద్యుత్ శాఖ ఏఈ వెంకటస్వామి, పంచాయతీ సెక్రటరీరమణమూర్తి,లీలామాధవ్, పలువురు గ్రామ వాలంటీర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

గో శాలలో అగ్నిప్రమాదం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సాయినగర్ లో ఉన్న సాయి మందిరంలో ఏర్పాటై ఉన్న గోశాలలో గురువారం మద్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గడ్డితోపాటు చెత్తాచెదారం దగ్ధమైంది. గడ్డికి నిప్పు ఎలా అంటుకున్నది తెలియరాలేదు. సంఘటన జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు. కొందరు ఆకతాయిల కారణంగానే అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చుని అగ్నిమాపకాధికారి చలమయ్య తెలిపారు.

బస్సును ఢీకొన్న లారీ

ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర - పాకాల : ఆగి ఉన్న బస్సును లారీ ఢీకొన్న ఘటనలో ఇరువురు గాయపడ్డారు. గురు వారం చిత్తూరు- కర్నూలు జాతీయ రహదారిపై పాకాల మండలం పదిపట్ల బైలు గ్రామపంచాయతీ పెరుమాళ్ళ గుడిపల్లి బస్టాప్ వద్ద చిత్తూరు నుండి పీలేరుకు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఆగి ఉండగా తమిళనాడుకు చెందిన లారీ వెనకవైపు నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో పీలేరు పట్టణం గువ్వల కాలనీకి చెందిన మరియప్ప పెరుమాళ్ళ గుడిపల్లి నివాసి లక్ష్మమ్మలకు గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పాకాల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడ్డ వారిరువురిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పాకాల సీఐ ఓబులేసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కరెంట్ షాక్ తో యువకుడు మృతి

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు సమయంలో జ్యూస్ ఫ్యాక్టరీలో విద్యుత్ షాక్ గురై యువకుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ఐరాల మండలం చింత గుబ్బలపల్లి చెందిన భరత్ అనే యువకుడు చిత్తూరు సమీపంలోని ఓ ప్రైవేట్ జ్యూస్ ఫ్యాక్టరీలో పనిచేసేవాడు. ఈ క్రమంలో గురువారం విద్యుత్ షాక్కు గురై సొమ్మసిలి పడుకోవడంతో వెంటనే అతన్ని చిత్తూరు హాస్పిటల్ తరలించారు. అప్పటికే భరత్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అయితే మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం నేత గంగరాజు డిమాండ్ చేశారు.

చైతన్యరథం బస్సు యాత్రను జయప్రదం చేయండి

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఈ నెల 15వ తేదీ శనివారం నిర్వహించనున్న చైతన్యరథం బస్సుయాత్రను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం సాయంత్రం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో విలేకరులతో మాట్లాడారు. చైతన్యరథం బస్సు యాత్ర రేణిగుంట మండల కేంద్రంలోని ఫ్లై ఓవర్ వద్ద నుంచి ప్రారంభం అవుతుందన్నారు. అక్కడ నుంచి ఈ యాత్ర ఏర్పేడు, ఊరందూరు మీదుగా శ్రీకాళహస్తి చేరుకుంటుందన్నారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో గల ఏపీసీడ్స్ కూడలి నుంచి భారీ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. అక్కడ నుంచి ఈ యాత్ర తొట్టంబేడుకు చేరుకుంటుందన్నారు. తొట్టంబేడులో పల్లెనిద్ర చేస్తామన్నారు. రేణిగుంటలో ప్రారంభమయ్యే ఈ యాత్ర మధ్య మధ్యలో ఆగుతూ అధికార పార్టీ అరాచకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ యాత్రలో పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు. శ్రీకాళహస్తిలో జరిగే ఈ చైతన్యరథం బస్సుయాత్రకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు కోడూరు బాలసుబ్రహ్మణ్యం, చెలికం పాపిరెడ్డి, తాటిపర్తి ఈశ్వరరెడ్డి, రెడ్డివారి గురవారెడ్డి, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర విజయవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గం లో ఈనెల 15వ తేదీన తెలుగుదేశం పార్టీ నిర్వహించే చైతన్య బస్సు యాత్రను విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యులు ఎస్సీవీ నాయుడు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పైన వైసీపీ అరాచకం పాలన పైన బస్సు యాత్రలో ప్రజలతో చర్చించడం జరుగుతుందన్నారు. పార్టీ ముఖ్య నాయకులు బస్సు యాత్రలో పాల్గొని వైసీపీ అరాచక పాలన పై ప్రజల ను చైతన్యం చేస్తూ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించడం జరుగుతుందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బస్సు యాత్ర విజయవంతం చేయాలని ఎస్సీవీనాయుడు కోరారు. ప్రజలందరూ ఈ బస్సు యాత్రకు మద్దతు ప్రకటించి పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

స్విమ్స్ సుపత్రికి ప్రత్యేక అధికారిగా డాక్టర్ శ్వేత

విశాలాంధ్ర-చిల్లకూరు: శ్రీవెంకటేశ్వర మెడికల్ ఆసుపత్రి స్విమ్స్ ప్రత్యేక అధికారిగా వైద్యులు బల్లి శ్వేత గురువారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆరోగ్య సలహాదారుగా భాధ్యత లను నిర్వహిస్తున్న శ్వేతకు మరో పదవి వెతుక్కుంటూ రావడం విశేషం. గూడూరు యంయల్ఏ వెలగపల్లి వరప్రసాద్ రావు , యంయల్.సి బల్లికళ్యాణ్ సతీమణి శ్వేత కు అభినందనలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలి

ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు

కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రిని కోరిన బడి సుధాయాదవ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుపతి పరిసర ప్రాంతాల్లో నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.పదుల సంఖ్యలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతు న్నారు.వేల సంఖ్యలో క్షతగాత్రులు అవుతున్నారు.ఏళ్లు గడుస్తున్నా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని తిరుపతి రూరల్ మండలం,పుదిపట్ల పంచాయితీ సర్పంచ్ బడి సుధాయాదవ్ అన్నారు.గురువారం తారకరామ స్టేడియంలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన బడి సుధాయాదవ్ రోడ్డు సమస్యలపై దృష్టి సారించాలని విన్నవిం చారు. ముఖ్యంగా మదనపల్లి -నాయుడుపేట జాతీయ రహదారి ఎన్‌హెచ్ 71లో వకులమాత గుడి, ఉప్పరపల్లి, అవిలాల,తనపల్లి కూడలిలో అండర్ పాస్ లు నిర్మించాలని కోరారు.అలాగే సర్వీస్ రోడ్లు నిర్మించి రోడ్డు ప్రమాదాలు నివారించాలని నితిన్ గడ్కారీని కోరారు. స్పందించిన మంత్రి నితిన్ గడ్కరీ సంబంధిత అధికారులను వెంటనే డిపిఆర్ లను తయారు చేయవలసిందిగా ఆదేశించారు.

యూసీసీని వ్యతిరేకిద్దాం

ఎన్నికల కోసమే బీజేపీ నాటకాలు - రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యూనిఫామ్ సివిల్ కోడ్ ను ముక్త కంఠంతో వ్యతిరేకిద్దా మని అఖిల పక్ష నాయకులు స్పష్టంచేశారు. గురువారం గూడూరులోని షాదీమంజిల్‌లో యూనిఫామ్ సివిల్ కోడ్ (ఉమ్మడి పౌర స్మృతి) పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ఎన్నికల ముందు ఏదో ఒక అంశాన్ని ప్రజలపై రుద్ది పరోక్షంగా ఒక మతం ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్ని స్తుంద న్నారు. ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండడంతో యూసీసీని తెరపైకి తెచ్చిందన్నారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో చేయమని చెప్పిన చాలా ప్రధాన విషయాలు ఉండగా, కేవలం ఈ యూనిఫామ్ సివిల్ కోడ్ ను మాత్రమే, అది కూడా 2024 ఎన్నికల ముందు ఇంత హడావిడిగా అమలు చేసే ప్రయత్నం వెనుక దాగి ఉన్న మతరాజకీయం ఏమిటని ప్రశ్ని ంచారు. ఒక వేళ యూనిఫామ్ సివిల్ కోడ్ అవసరం అని భావించినా, అసలు అది ఎలా ఉంటుందో ఓ స్పష్టమైన ముసా యిదా కూడా లేకుండా యూసిసిని సపోర్ట్ చేయం డని దేశ ప్రజలను అడగడం మోసమే అవుతుం దన్నారు. ప్రజలను మతం పేరుతో విభజించే మత రాజకీయం చేయడం దారుణమ న్నారు. భిన్నత్వ ంలో ఏకత్వమే మన దేశాన్ని 75 సంవత్సరాలు దాటేసినా కూడా ఒకే దేశంగా నిలబెట్ట గలిగిందన్నారు. మరి భిన్నత్వంలో ఏకత్వం వలన కలుగుతున్న నష్టం ఏమిటని ప్రశ్నించారు. అన్ని మతాల పర్సనల్ లా వలన దేశానికి జరుగుతున్న నష్టం ఏమిటో పాలకులు స్పష్టం చేయాల న్నారు. దేశాన్ని పట్టి పీడి స్తున్న ప్రధాన సమస్యలు పేదరికం, నిరుద్యోగం, అవినీతి, పెరుగుతున్న నిత్యావసర ధరలు, మండు తున్న గ్యాస్, పెట్రోల్ ధరలు, నడ్డి విరుస్తున్న పన్ను లు, మహిళలపై పెరిగిపోతున్న అఘాయిత్యాలు, దేశానికి తిరిగిరాని నల్లధనం, కూలుతున్న వంతెనలు, దిగజారిపోయిన జీడీపీ, వెనక్కి వెళ్ళిపోతున్న విదేశీ పెట్టుబడులు, దివాళా తీస్తున్న కంపెనీలు, బ్యాం కులు, బడాబాబులు ఎగవేస్తున్న బ్యాంకు అప్పులు, రైతుల ఆత్మహ త్యలు, నిర్వీర్యం చేయబడుతున్న ప్రభుత్వ సం స్థలు, అమ్ముడయిపో తున్న దేశ సంపద, ప్రైవేటైజేషన్, ఇవన్నీ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ పర్సనల్ లాస్ వల్ల జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. దేశంలో హిం దూ ముస్లింలు ఎప్పుడూ విభజించబడి, పరస్పరం దూషిం చుకునే, ద్వేషించుకునే సున్నితమైన మతప రమైన అంశాలను తెరపైకి తీసుకురావడం, మెజారిటీ మతం ఓట్లను పొందడం కోసం, మైనా రిటీ వర్గాల హక్కులను కాలరాసే నల్ల చట్టాలను అమలు చేయడం ప్రజాస్వామ్య ప్రభుత్వానికి తగునా అని ప్రశ్నించారు. యూసీసీ అమలుతో కేవలం ముస్లింలే కాకుండా సమాజంలోని అన్ని మ తాల ప్రజలు ఇబ్బందులు పడుతారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కుల, మతాలకు, పార్టీలకు అతీ తంగా యూసీసీ రద్దు చేయాలని నినదించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్య దర్శి షేక్. కాలేషా, సీపీఎం నాయకులు జోగిశివకుమార్, టీడీపీనాయకులుబిల్లుచెంచురామ య్య, ఎండీ. అబ్దుల్‌రహీం, ఇజ్రాయెల్ కుమార్, పల్లి కోటేశ్వరరావు, నటశేఖర్,కాంగ్రెస్ పార్టీనాయ కులు పరి మళ వెంకటేశ్వర్లు,ఎం.శ్రీనివాసాచారి, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, సీపీఎం నాయకులు ఎస్.ముత్యాలయ్య,సురేష్,ముతవల్లీలకమిటీసభ్యులుఎండీ.జీలానీబాషా, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ట్రాన్స్‌ఫార్మర్ మార్పు చేసి వ్యవసాయానికి సహకరించాలి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు

విశాలాంధ్ర - ఐరాల : చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజ కవ ర్గం ,ఐరాల మండలం, పొలకల పంచాయతీకి సంబం ధించిన పి.కట్టకిందపల్లి దళితవాడలో కాపురం ఉందు సి. కేశవవులుకు సంబం ధించిన కొంత వ్యవసాయ భూమి ఉన్నది. ఆ వ్యవ సాయ భూమిపైనే కేశవులు కుటుంబం పంట పండిం చుకుంటూ జీవనం సాగిస్తున్నారు, అలాంటి వ్యవసాయ భూమి మధ్యలో విద్యుత్తు ట్రాన్సుర్ ఉండడం వల్ల వ్యవసాయం చేసుకో వడానికి చాలా ఇబ్బందికరంగా ఉన్నది. పొలం దున్నేటప్పుడు, పైరు నాటేట వ్పుడు, కోత కోసేటప్పుడు విద్యుత్తు ట్రాన్సుర్మ్ ఉండటం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణ నష్టాలు జరిగే అవకాశం ఉన్నది. ఈ కట్ ట్రాన్సుర్ ను మార్పు చేయాలని విద్యుత్ అధికారులకు అనేకసార్లు రాతపూర్వకంగా తెలియజేసిన సమస్య పరిష్కారం కాలేదు ఇప్పటికైనా విద్యుత్ అధికారులు జోక్యం చేసుకొని సమ స్యను వెంటనే పరిష్కరించి కేశవులు తన పొలంలో వ్యవసాయం చేసుకునే విధంగా సహకరించాలని డిమాండ్ చేస్తున్నాం .లేనిపక్షంలో పొలకల విద్యుత్తు సబ్ స్టేషన్ కా ర్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపడుతు న్నట్లు సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ . నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి(డి. హెచ్ .పి.యస్)చిత్తూరు జిల్లా నాయకులు పెను మూరు బాబు, పి. రఘు ,బాధితుడు సి.కేశవులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష

--- మున్సిపల్ చైర్మన్ హలీం భాష ---

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణ పరిధిలోని ఎనిమిదవ సచివాలయంలో కమిషనర్ నరసింహ ప్రసాద్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురు వారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ హలీం భాష జానపద కళల చైర్మన్ కొండ వీటి నాగభూషణం పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు ఈ సమావేశాల్లో కూడా వార్డు పరిధిలో ఉన్న ప్రజలు వారి వారి సమస్యల పట్ల దరఖాస్తు చేసుకోవడంతో దాదాపు 11 సేవలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలను సంబంధిత అధికారుల ద్వారా జారీ చేసి పంపిణీ చేయడం జరిగిందన్నారు గడప గడప కార్యక్రమంలో దాదాపు 90 శాతం సమస్యలు గుర్తించి పరిష్కరించడం జరిగిందని మిగిలిన సమస్య లు జగనన్న సురక్ష వేదిక ద్వారా పరిష్కరిస్తున్నామన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మో హన్ రెడ్డి ముందుచూపుతో భావితరాల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ముందుకు తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు ప్రజా అభివృద్ధి మా ప్రభుత్వ లక్ష్యంగా భావించి ముందుకు వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలన్నారు మరి ముఖ్యంగా నియోజ కవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి నియోజవర్గ ప్రజలు 2024 ఎన్నికల్లో అండగా ఉండాలని కోరుతున్నాను అన్నారు.ఈకార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ వరద రెడ్డి ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ నాయకులు జయరాం రెడ్డి కౌన్సిలర్లు కిజర్ ఖాన్ జయ కుమార్ యాదవ్ హర్షద్ అలీ వాలంటీర్లు గృహసారథులు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేయండి

- చిత్తూరు డీసీసీబీ చైర్మన్ మొగసాల రెడ్డమ్మ కృష్ణమూర్తి వినతి
- ఏపీ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కామ్రేడ్ జి.నారాయణ రెడ్డి

విశాలాంధ్ర - చౌడేపల్లె : ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కామ్రేడ్ జి.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మొగసాల రెడ్డమ్మ కృష్ణమూర్తిని అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జి.నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంపుదల చేయాలని,రోజువారి వేతనాలతో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని,ప్రభుత్వరంగ బ్యాంకు ఉద్యోగుల వలె సహకార బ్యాంకు ఉద్యోగులకు కూడా పెన్షన్ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశార.చైర్మన్ మొగసాల రెడ్డమ్మ కృష్ణమూర్తి సదరు అంశాలపై సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఈ అంశాలపై పరిష్కారం దిశగా చర్యలు చూపుతామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.ఎస్ రవికుమార్,రాష్ట్ర కార్యదర్శి బ్యాంక్ రెడ్డప్ప ఏపీ పి.ఎ.సి.యస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షుడు వప్పు హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలపై ఉచిత శిక్షణా అవగాహనసదస్సు

విశాలాంధ్ర - వి. కోట : గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దీన దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యువజన శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి యువరాజ్ కోరారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అవగా హన సదస్సులో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన ఈ పథకం ద్వారా స్పోకెన్ ఇంగ్లీషు, కంప్యూటర్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్ ఇచ్చి ప్రైవేట్ మరియు కార్పరేటు రంగాలలో ఉపాది అవకాశాలు కల్పించబడతాయన్నారు. శిక్షణ కార్యక్రమం 3 నెలలు ఉంటుందని శిక్షణా కాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యం కూడా ఉంటుందన్నారు.పదవ తరగతి నుండి ఇంట ర్మీడియట్, డిగ్రీ చదివిన వారికి శిక్షణ ఇచ్చి వారి వారి ప్రతిభను బట్టి ప్రముఖ కార్పొరెట్ కంపెనీ లలో ఉద్యోగ అవకాశాలు తప్పక కల్పిస్తామని వైస్ ఎంపిపి డా, తమీం ఖాన్ అన్నారు. ఉపాధి అవకా శాలు కోరుకునే యువతీ యువకులు ఈ నెల 14 వ తేదీ నుండి 20 వ తేది వరకు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ బాలగురునాద్ తెలిపారు. కార్యక్రమంలో జాబ్స్ ఏపీఎం ఈశ్వరి , వెలుగు ఏపీఎం సుబ్రహ్మణ్యం ,జెసివో రమణ , సీసీలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వెయ్యికోట్ల టర్నోవర్, పది కోట్ల బోనస్‌లతో మహిళా విజయం శ్రీజపాల ఉత్పత్తి కేంద్రాలు...

విశాలాంధ్ర - వి.కోట : శ్రీజ పాల డెయిరీ 2022-23 ఆర్థిక సంవత్సరంలో వెయ్యి కోట్ల టర్నోవర్ సాధించడం మహిళా విజయమని శ్రీజపాల డెయిరీ సిఇవో జయతీర్ధాచారి పేర్కొన్నారు. ప్రపంచంలో నే మొదటి సారిగా ఏర్పడిన మహిళా యాజమాన్య పాల ఉత్పత్తి దారుల డెయిరీ శ్రీజ 2014 లో కేవలం 27 మంది సభ్యులతో ప్రారంభించిన డెయిరీ పది సంవత్సరాలలో ప్రస్తుతం లక్ష మంది సభ్యులతో 1000 కోట్ల టర్నోవర్ తో పదికోట్ల బోనస్ లు ఇచ్చే స్థాయికి చేరుకోవడం ఇది మహిళా పాడి రైతుల విజయం అని పేర్కొన్నారు. ఇందులో భాగంగా మండలంలోని పత్రపల్లి సమీపంలోని వి. కొత్తూరు గ్రామంలో ఉన్న శ్రీజపాల శీతలీకరణ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యక్రమంలో డెయిరీ లోని 338 పాడి రైతులకు రూ, 6, 17, 605 లు ఆన్లైన్ ద్వారా జమచేశారని ఏరియా ఆఫీసర్ రెడ్డెప్పరెడ్డిఅన్నారు. అలాగే అలాగే ఐదు లీటర్ల సామర్థ్యం గల స్టీల్ పాల క్యారియర్ లను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాలమిత్ర నారాయణ స్వామి, సూపర్వైజర్ నాగరాజు, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాడు -నేడు పనులను సకాలంలో పూర్తిచేయాలి

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన నాడు -నేడు పనులను సకాలంలో పూర్తిచేయాలని సర్వ శిక్ష అబి యాన్ పిఓ వెంకటరమణారెడ్డి అన్నారు. పులి చెర్ల విద్యాశాఖ కార్యాల యంలో గురు వారం నాడు నేడు పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సమావేశంలో ఎంఈఓలు సిద్ధరా మయ్య, పోకల తాతయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ గోవర్ధన్, సి ఓ ఇంతియాజ్, సిఆర్పిలు మునీర్ అహ్మద్, వేణు గోపాల్, మునీశ్వర, అశ్రుప్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా ఫీవర్ సర్వే నిర్వహించాలి : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో బాధ్యతాయుతంగా పనిచేసి రాను న్న వర్షాకాలం మరియు చలికాలంలలో ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులులేకుండా ఆరోగ్యపరంగా తీసు కోవాల్సిన చర్యలు గురించి అన్ని జాగ్రత్తలు తీసు కోవాలని, ప్రజల ఆరోగ్యాన్నిసం రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ తెలి పారు.జిల్లా కలెక్టర్ గురు వారం కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం లో జడ్పీ సీఈఓ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లు తో సమావేశమై వర్షాకాలం మరియు చలికాలంలో వచ్చే వ్యాధుల గురించి చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫీవర్ సర్వేపగడ్బందీ గా నిర్వహించి వారికి సంబంధించిన వివ రాలను పైఅధికారులకు తెలిపి ఎటువంటి వ్యాధులు ఉన్న సకాలంలో చర్యలు తీసుకుంటే తీవ్రమైన ప్రమాదాలురాకుండా చూడవ చ్చన న్నారు. వాలంటీర్లు,ఆశా కార్య కర్తలు క్షేత్ర స్థాయి లో జరుపు తున్న ఈ సర్వే ని బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన న్నారు. ఆరోగ్య సిబ్బంది మున్సిపల్ సిబ్బంది గ్రామీణ ప్రాంతాలలో పంచాయతీసిబ్బంది దోమలువ్యాప్తి చెంద కుండా చేయాల్సిన చర్యలు గురించి ఇంకా అవగాహన కల్పించాల్సి ఉంటే వారికి అవగాహన కల్పించి. .ఇండ్లు చుట్టు పక్కల ఇళ్ల లో ఎటు వంటి గుంతలు లలో నీటినిల్వలు ఉండ కుండా చూడాలన న్నారు. క్షేత్రస్థాయిలో నిర్వహించే ఈ సర్వే కి సంబంధించిన వివరా లను పై అధికారులు ఆరా తీయాలన్నారు. మున్సిపల్ ప్రాం తాలలో పంచాయతీ ప్రాంతా లలో పారిశుద్ధ్య పనులకుఉపయోగించే వాహ నాల పని తీరును మెరుగు పరుచుకోవాలనన్నారు. వాటిపై నివేదిక ఇవ్వాలనన్నారు. ఫ్రైడే డ్రైడే గా నిర్వహించడం జరుగుతూ వస్తోం దని ఈ కార్యక్రమం మున్సిపల్ పంచాయతీ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పరిశీలించా లనన్నారు. పాఠశాల లలోఎటువంటి ఇబ్బం దివిద్యా ర్థులకు రాకూడదని వారికి తగు పరీక్షలు నిర్వహించా లన న్నారు. అన్ని పరీక్షలకు సంబంధించియంత్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పెట్టడానికి అయ్యే ఖర్చు వివరాలను ప్రభుత్వానికి పంపాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫీవర్ సర్వే మరియు డెంగ్యూ వ్యాధుల నివారణకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లావైద్యఆరోగ్యశాఖ అది.కారిని ప్రభావతి, జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి వెంకట ప్రసాద్, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, చిత్తూరు నగర కమిషనర్ అరుణ, డాక్టర్ రవి రాజు, డాక్టర్ శిరీష, డాక్టర్ సుదర్శన్ లతోపాటు మున్సిపల్ కమిషనర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

నాడు -నేడు పనులను వేగవంతం చేయండి

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న నాడు నేడు పనులను వేగవ ంతం చేయాలని మండల విద్యా శాఖ అధికారి మనోజ్కుమార్ అన్నా రు. గురువారం మండల ంలోని టీకేఎం పేట ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు - నేడు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రత్యేక చొరవతీసుకుని మనబడి నాడు నేడు పథకం ద్వారా పాఠశాలల భవన నిర్మాణాతో పాటు మౌళిక వసతు లక కల్పించడం జరుగుతుందని తెలిపారు. నాడు నేడు పనులు చేపడు తున్న పాఠశాలల హెచ్ఎంలు నాడునేడు. పనులపై దృష్టి సారించాలని సూచిం చారు. అలాగేసుద్దగుంట, రాజుకండ్రిగ, టీకేఏ ంపేటప్రాథమికపాఠ శాలల్లోరికా ర్డులనుపరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

నేడు రాష్ట్రఎస్టీకమిషన్ సభ్యులు వడిత్యశంకర్‌నాయక్ పర్యటన

విశాలాంధ్ర - రామకుప్పం : రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్య శంకర్ నాయక్ శుక్రవారం మండల పర్యటన నిమిత్తం రానున్నారని మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు మండల పరిధిలోని వీర్ణమల, పెద్ద తాండా పంచాయితీ ల లో ఉన్న గిరిజన కుటుంబాలతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి గిరిజన తండాల్లో నివసిస్తున్న ప్రజలతో రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికి అందు తున్నాయా తదితర అంశాలపై అడిగి తెలుసుకుంటారని కార్యక్రమానికి అన్ని శాఖలు అధికారులు హజరు కావాలని మండల అభివృద్ధి అధికారి రాధాకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

సంస్కారంతో మాట్లాడడం నేర్చుకో పవన్

- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పిఎన్.నాగరాజ్

విశాలాంధ్ర - వి. కోట : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంస్కారంతో మాట్లాడ టం నేర్చుకోవాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి పిఎన్ నాగరాజ్ హితవు పలికారు. ఇటీవల వారాహి యాత్రలో భాగంగా ఏలూరులో వాలం టీర్ వ్యవస్థ పై ఆయన చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు. గురువారం పాత్రికేయుల సమావే శంలో మాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో భాగంగా ఆయన ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకొని సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చి వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేకూర్చే కార్యక్రమం చేపట్టారన్నారు. సేవ భవంతో పనిచేసే వారినే వాలంటీర్లుగా రావాలని సీఎం అప్పుడే పిలుపునిచ్చారని ఎవరో ఒకరిద్దరు చేసే తప్పులను మొత్తం వ్యవస్థకు ఆపాదించి అవమాన పరచడం సమంజసం కాదన్నారు. కరోనా మహమ్మారి కాలంలో వాలంటీర్ అందించిన సేవలు ఎనలేని వన్నారు. అనవసరంగా వాలంటీరలందరినీ దోషులుగా చేయొద్దనిఅన్నారు. గ్రామస్థాయి నుంచి సంస్థాగ తంగా ఎలాంటి పునాదులు లేని జనసేన పార్టీ 151 సీట్లు గెలిచిన జగన్మోహన్ రెడ్డి గురించి అవహేళన చేయడం భావ్యం కాదన్నారు. దమ్ము ధైర్యం ఉంటే ఒంటరిగా 175 స్థానాల్లో పోటీచేసి సత్తా చాటాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ఏకవాక్యంతో సంబోధించడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. జగన్మోహన్ రెడ్డి పై అవాకులూ చెవాకులు పేల్చితే ఊరుకునేది లేదని 2024 ఎన్నికల్లో ప్రజలే జనసేనకు తగిన రీతిలో బుద్ధి చెప్తారన్నారు.

వాలంటీర్ల పై పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు సరికాదు

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: వాలంటీర్ల పై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు సరికాదని జెడ్పిటిసి మురళీధర్ ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి సచివాలయల కన్వీనర్ మురవత్ భాష అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో గురువారం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై వాలంటీర్లు నిరసన చేపట్టి ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాలంటీర్ల వల్లే ప్రజలకు ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. వాలంటీర్లు చేస్తున్న సేవలు ప్రజలకు తెలుసని అలాగే ఏసీ రూమ్స్ లో కూర్చుని ఉన్న పవన్ చంద్రబాబుకు ఏమి తెలుసు అని ప్రశ్నించారు. వాలంటీర్లకు గుర్తింపు ఉండేలా రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలో మంచి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.ఎస్ రెడ్డి ప్రకాష్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజు ప్రసాద్ ,సర్పంచ్ లు ఎస్. ఏ షూకూర్, ఎంపీటీసీ రెడ్డి అహ్మద్, మంజుల మునస్వామి, వైసీపీ నాయకులు రెడ్డి ఈశ్వర్ రెడ్డి, షౌకత్, గోవిందరెడ్డి, రాయల్ మోహన్, ఆనంద ,షాజహాన్ కార్యకర్తలు, వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బంగారుపాళ్యం: రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యం అని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు అన్నారు. గురువారం బంగారు పాల్యం 1 సచివాలయం నుండి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వీధులలో ప్రతి ఇంటికి నాయకులతో కలిసి వెళ్లిన ఎమ్మెల్యే సంక్షేమ పథకాలు అందుతున్న తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం బి కుమార్ రాజా, మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, సర్పంచ్ ఉమాదేవి ,ఉప సర్పంచ్ కామరాజు ,మాజీ సర్పంచ్ ఎం బి కృష్ణమూర్తి, నాయకులు దొరస్వామి, పరదేశి, కిషోర్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతులకు అధిక లాభాలు

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు: ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక లాభాలు పొందవచ్చునని ఎస్ఆర్పి రామచంద్ర అన్నారు మండలంలోని వేల్కూర్ పరిధిలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను ఆయన గురువారం నాడు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవ సాయం ద్వారా రైతులు పెట్టుబడులను తగ్గించుకో వచ్చునని దీని ద్వారా భూసారం పెరుగుతుందని పంటల్లో అధిక దిగుబడి తీసుకోవచ్చునని ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే వారు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిపిఎం వాసు ఎన్ ఎఫ్ ఏ చందు కేదర్లు హేమావతి నీలకంఠారెడ్డి ఐ సి ఆర్ పి లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లలో అకడమిక్ ఇన్స్రక్టర్లను నియమించాలి : ఎస్‌టియు

విశాలాంధ్ర- చిత్తూరు: పాఠశా లల్లో రెగ్యులర్ టీచర్ల నియామకం జరిగే వరకు, వెంటనే అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి దేవరాజు రెడ్డి డిమాండ్ చేశారు. గురు వారం సాయంత్రం చిత్తూరులోని ఎస్టియు జిల్లా కార్యాలయంలో, చిత్తూరు డివిజన్ ఎస్ టి యు ముఖ్య నాయకుల సమావేశం బిక్కా మురళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవరా జులు రెడ్డి మాట్లాడుతూ, రెగ్యులర్ నియామకాలు చేపట్టక పోవడం వల్ల ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు రద్దు చేయడం అన్యాయమని విమర్శించారు. జీ. ఓ.117 అమలు వల్ల ఉన్నత పాఠశాలలు సైతం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్ పోస్టుల సర్దుబాటు ప్రక్రియకు సంబంధించి పూర్తి వివరాలు ఖజానా శాఖకు పంపకపోవడం వల్ల వేలాది మంది టీచర్లు జీతాలు పొందలేక, రుణాల బకాయిలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆర్భాటంగా ప్రారంభించిన హై స్కూల్ ప్లస్ లలో టీచర్లు ఇప్పటికి జీతాలు పొందలేకపోతున్నారని విమర్శించారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంటా మోహన్, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, జిల్లా ఆర్థిక కార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి, చంద్రన్, కమలాపతి, చంద్రశేఖర్, ప్రకాష్, చంద్ర మోహన్, సురేష్, గుణశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం గాంధ్ల మిట్ట కూడలి వద్ద గురువారం నియోజకవర్గ ఇన్చార్జ్ పొన్న యుగంధర్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ మాటలు వక్రీకరించినందుకు నిరసనగా సేమ్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు సమస్యల ను పరిష్కరించని ప్రభుత్వం, పవన్ కళ్యాణ్ పై ఆరోపించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిం చారు. వాలంటీర్లు చేస్తున్న పనికి తగ్గ గీతం ఇవ్వడం లేదని ఆరోపించారు. వాలంటీర్లను రాష్ట్రంలో వైసీపీ నాయకులు వాలంటీర్లపై దాడి చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని హితవు. పలికారు డిప్యూటీ సీఎం నారాయణస్వామి కార్వేటి నగర్ నుంచి పచ్చికాపల వరకు డబుల్ రోడ్డు వేయలేదని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని జనసైనికులు పాల్గొన్నారు.

పాలేటి అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు..

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం నెల్లిమంద పంచాయతీ నందు వెలసిన పాలేటి అమ్మ వారి తిరుణాల సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఎగువ పల్లి ,బోయపల్లి లలో ఊరేగించారు. ఈనెల 16వ తేదీ ఆది వారం 17వ తేదీ సోమవారం ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. అమ్మవారి ఊరేగింపు సందర్భంగా గ్రామాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. జిల్లాలోనే అత్యంత వైభవంగా నిర్వహించే పాలేటి అమ్మవారి తిరుణాల కోసం అమ్మవారిని పలు గ్రామాలలో ఊరేగింపు నిర్వహిస్తున్నారు.

దత్తపుత్ర అనుచిత వ్యాఖ్యలు మానుకో

విశాలాంధ్ర - పాలసముద్రం: దత్తపుత్రుడు ప్యాకేజీ స్టార్ పవన్ కళ్యాణ్ వాలంటరీ వ్యవస్థ పై ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్యామల శివప్రకాష్‌రాజు అన్నారు ఆయన గురువారం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా వాలంటరీ వ్యవస్థను తీసుకుని వచ్చి దేశంలోనే ఎక్కడ లేని విధంగా ప్రజలకు సేవలు అందించిన ఘనత జగనన్నదని కరోనా సమయంలో వాలంటీర్లు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని పక్క రాష్ట్రాలు కూడా ఈ వ్యవస్థను అభినందించారని అలాంటి వ్యవ స్థను ఈ దత్తపుత్రుడు కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నా రు అదేవిధంగా జగనన్న రాష్ట్ర ప్రజలకు పేద ప్రజలకు సేవలందించి చరిత్ర సృష్టిస్తే ఈ ప్యాకేజీ స్టార్ మూడు పెళ్లిళ్లు చేసుకుని చరిత్ర సృష్టించారని ఆయనఅన్నారు ఇలాంటివారు అందరూ ఎన్ని కుతం త్రాలు చేసిన జగనన్నను ఏమి చేయలేరని రాబోయే ఎన్నికల్లో జగనన్న విజయాన్ని ఎవరు ఆపలేరనిపేదప్రజలకు అందిస్తున్న నవరత్న పథకాలే జగనన్నకు శ్రీరామరక్ష అని ఆయన అన్నారు.

గణనాధుని సేవలో ప్రముఖ యాంకర్ శ్రీముఖి

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ది వినాయక స్వామి దర్శనార్థం ప్రముఖ టీవీ యాంకర్ శ్రీముఖి కుటుంబ సభ్యులతో కలసి గురువారం కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ చైర్మన్ ఏ .మోహన్ రెడ్డి స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను అందరూ సద్వినియోగంచేసుకోవాలి: ఎంపిటిసి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : అర్హులైన వారికి కావలసిన ధ్రువపత్రాలను ఉచితంగా పంపిణి చేసేందుకు ప్రభుత్వం తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకో వాలని చల్లపాలెం ఎంపిటిసి హరి కోరారు. శ్రీకాళహస్తి మండలం లోని చల్లపాలెం గ్రామ సచివాల యంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం విజ యవంతంగా నిర్వహి ంచారు. ఈ పథకంలో భాగంగా 733 మంది దరఖాస్తుదారులకి 11 రకముల ధృవీకరణ పత్రాలను ఎటు వంటి రుసుము వసూలు చేయకనే ఉచితంగా పంపిణీ చేయడం జరిగి ందని అధికారులు తెలి పారు. ఆధార్ సేవలో సేవలు సుమారు 42 మందికి ఉచితం గా అందిం చడం జరిగిందని తెలి పారు. ఈ కార్యక్రమానికి ధరకాస్తుదారులు భారీ స్థాయిలో పాల్గొన్నారని, అర్హులందరికి కావలసిన ధ్రువపత్రాలు పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లపాలెం యం.పి. టి.సి..హరి, యం.పి.డి.ఓ. రఫీ ఖాన్, గ్రామ సచివాలయ కన్వీనర్లు సి.రామచంద్రయ్య, ఎం.ముని రాజా, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితోపాటు పంచాయితీ కార్యదర్శి పి.యూసుఫ్ ఖాన్ పాల్గొన్నారు.

పుంగనూరు ఏరియా వైద్యశాలకు క్యాబినెట్ ఆమోదం

వైయస్ జగన్మోహన్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

ఏరియా వైద్యశాల నామకరణం తో పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం

- ప్రభుత్వ వైద్యశాల చైర్మన్ డాక్టర్ శరన్ కుమార్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కృషితో ఏరియా వైద్యశాల గా బుధవారం రోజున రాష్ట్ర రాజధాని అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగింది అందులో భాగంగా వైద్యశాల చైర్మన్ డాక్టర్ శరన్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు వైద్య సిబ్బందిగురువారం రోజున వైద్యశాల ఎదుట రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి హర్షం వ్యక్తం చేయడం జరిగింది అలాగే కేక్ కట్ చేసి వైద్యులు వైద్య సిబ్బంది వైద్యశాల కమిటీ సభ్యులు ఒకరుకు ఒకరు పంచుకొని సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ శరన్ కుమార్ మాట్లాడుతూ 1970 సంవత్సరంలో చిన్న వైద్యశాలుగా ఏర్పడి అంచలంచలుగా 50 పడకల ఆసుపత్రిగా రూపుదిద్దుకోవడం జరిగిందన్నారు ముఖ్య ంగా రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామీణ రోగులకు ఆధునిక వైద్యం అందిస్తున్నామన్నారు రోగుల సంఖ్య నానాటికి పేరగడంతో అన్ని రకాల రోగులకు వైద్యం అందించడానికి అవకాశం తక్కువగా ఉండడంతో ఏరియా వైద్యశాల చేసి100 పడకలు చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు మంత్రి వెంటనే స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మో హన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి క్యాబినెట్ ఆమోదం తెలిపి పుంగనూరు ఏరియా వైద్యశాలగా నామకరణం చేస్తూ 100 పడకలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు వెంటనే 33 కోట్ల 60 లక్షల రూపాయలు ఆర్థిక శాఖ నుండి నిధులు విడుదల చేయించడం జరిగిందన్నారు ఏరియా హాస్పిటల్ గా ఏర్పడడం వలన గ్రామీణ రోగులకు కార్పొరేట్ వైద్యం అందించడం జరుగుతుందని తెలియజేశారు అన్ని రకాల రోగలకు రాత్రి పగలు డాక్టర్లు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు గతంలో వైద్యులు సిబ్బంది 44 మంది ఉంటే ప్రస్తుతం 100 పడకల వైద్యశాలతో ఇంకా అదనంగా 55 మందిని వైద్యులు సిబ్బందిని వైద్య ఆరోగ్యశాఖ కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు గతంలో మదనపల్లెకుతిరుపతికి అత్యవసర వైద్యం కోసంవెళ్లే రోగులకు సైతం ఇక్కడే అన్ని వైద్య సేవలు అందిస్తామన్నారు వైద్యశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి పేద రోగుల పక్షాన నిలబడడం జరుగుతుందన్నారు నియోజవర్గంలో సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి ముందుకు వెళుతున్న రాష్ట్ర మంత్రివర్యులు పెద్ది రెడ్డి రామచం ద్రారెడ్డికి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు అండగా ఉం డాలని కోరుచున్నానన్నారు ఏరియా వైద్యశాల కావడానికి కృషి సహకరించిన ప్రతి ఒక్కరికి వైద్యశాల కమిటీ ద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మధుసూ దనాచారి కమిటీ సభ్యులు జానకి సత్యనారాయణ ఇనయ్ తుల్లా పారామెడికల్ నాగే నాయక్ డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చెంగాలమ్మను దర్శించుకున్న ఇస్రో చైర్మన్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరిని అమ్మవారిని ఇస్రో చైర్మన్ సోమనాథ్ గురువారం దర్శించి పూజలు చేశారు, శ్రీహరికోట నుండి రేపు జరిగే చంద్రయాన్ - 3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ సోమనాథ్ అమ్మణ్ణికి పూజలు చేశారు, ఆయనకు ఆలయం వద్ద కార్య నిర్వహణ అధికారి ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి స్వాగ తం పలికారు,అమ్మణ్ణి దర్శనం అనంతరం ఈవో చేతులు మీదుగా ఇస్రో చైర్మన్ కు ఆలయ మర్యాదలతో సెలవా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భముగా సోమనాథ్ విలేకరులతో మాట్లాడుతూ చంద్రయాన్ -3 ప్రయోగం రేపు మధ్యాహ్నం నిర్ణయి ంచిన సమయం 2 :35 గంట లకు జరుగుతుందని నాల్గవ ల్‌వీఎం రాకెట్ ద్వారా చంద్రయాన్ ప్రయోగం జరుగుతుందని ,ప్రయోగం అనంతరం నెలరోజులు పైగా చంద్రయాన్ - 3 ప్రయాణం చేస్తుందని, ఆగస్టు 23 తరువాత చంద్ర యాన్ -3 చంద్రునిపైకి దిగుతుం దని ఆయన తెలియజేసారు,దేనికి సంబంధించి కౌంట్ డౌన్ ను గురువారం మధ్యాహ్నం 1:00 గంటకు ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు, తరువాత ప్రయోగం పిఎస్ ఎల్‌వి రాకెట్ ను వాణిజ్య పరంగా ప్రయోగిస్తున్నట్లు అలాగే వచ్చే నెల చివరిలో ఆదిత్య ఉపగ్రహ ప్రయోగం ఉంటుందని దానికి సంబం దించిన ఉపగ్రహ పరీక్షలు జరుగుతున్నాయని తెలియజేసారు , చంద్రయాన్ -1 ప్రయో గం సూపర్ హిట్ అయిందని దాని ద్వారా చంద్రునిపై నీటి జాడలను గుర్తించడం జరిగిందని, అలాగే చంద్ర యాన్ 2 కూడా మంచి ఫలితాలు ఇచ్చిందని నీరు ఉన్నట్లు రుజువు చేసిందని అంతకన్నా మరింత ఫలితాలను చంద్రయాన్ - 3 ఇస్తుం దని సోమనాథ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ పాలకమండలి సభ్యులు ముప్పాళ్ల చంద్ర శేఖర్ రెడ్డి, ఎం ఎం. పద్మజ ,షార్ గ్రూప్ డైరెక్టర్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వి వైద్య కళాశాలలో భూమి పూజ

విశాలాంధ్ర - తిరుపతి : ఎస్ వి వైద్య కళాశాలలో క్రింద వైద్య విద్యార్థుల కొరకు అధునాతన వసతులతో ఐదంతస్తుల భవనం, బోధన తరగతి గదులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్య విద్యను మెరుగుపరిచే క్రమంలో వైద్య విద్యార్థులకు, సుమారు 400 కోట్లు, విలువ కలిగిన రుయా ఆసుపత్రి లో పేద రోగుల కొరకు ఆసుపత్రి బ్లాకులో, ఎమర్జెన్సీ బ్లాక్, మరియు వైద్యవిద్య అభ్యసిస్తున్న వైద్య విద్యార్థుల కొరకు సుమారు 26 కోట్లతో ఈ భవన నిర్మాణం జరుగుతుందని ఎస్ వి.వైద్య కళాశాల అదనపు వైద్య విద్యా సంచా లకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ భూమి పూజ చేసినారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మెగా కన్స్ట్రక్షన్ వారు ఈ ప్రాజెక్టును ప్రారంభించడం జరిగినది అని అన్నా రు . ఈ భవనము రెండు సంవత్సరాల కాల వ్యవధి లో అనగా 202 5వ సంవత్సరం పూర్తి చేసి కళాశాలకు ఇవ్వడం జరుగుతుందని, మెగా కన్స్ట్రక్షన్ తెలిపారని ఆయన అన్నారు. ఈ భూమి పూజ కార్యక్ర మానికి రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారథి రెడ్డి, ఎస్‌వివై ద్యకళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు (అడ్మినిస్ట్రేషన్), డాక్టర్ వసుంధర దేవి (ఎకడమిక్), ఏపీ ఎం ఎస్ ఐ డి సి, ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీపతి రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ రమణమూర్తి, ఎస్వీ వైద్య కళాశాల సిబ్బంది, వైద్య విద్యార్థులు మరియు పి ఆర్వో వీర కిరణ్ పాల్గొన్నారు.

జగనన్న పాలనలో రాష్ట్రం దిన దిన అభివృద్ధి

విశాలాంధ్ర- ఓజిలి: జగనన్న పాలనలో రాష్ట్రం దిన దిన అభివృద్ధి చెందుతుందని వైసీపీ నాయకులు దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి గురు వారం వెంకటరెడ్డి పాలెం సచివాలయం లో జగనన్న సురక్ష కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన తెలియజేశారు. అదేవిధంగా అర్హులైన వారికి వివిధ రకాల సర్టిఫికెట్లు ఇస్తున్నామని ఆయన పేర్కొ న్నారు. కొండవల్లిపాడు పంచాయతీ సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొండ వల్లి పాడు పంచా యతీలో భూ ఆక్రమణలు జరుగుతున్నాయని పలువురు గ్రామస్తులు ఓజిలి తా హసిల్దార్ శివరామ సుబ్బయ్య దృష్టికి తీసుకు రాగా సర్పంచ్ ప్రభాకర్ రాజుతో కలిసి ఆక్రమణ భూములను పరిశీ లించారు. మా గ్రామంలో కోతులు, కుక్కలు బెడద ఎక్కువగా ఉందని వెంకటరెడ్డి పాలెం ప్రజలు ఎంపీడీవో రజినీకాంత్ దృష్టికి తీసుకురాగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. అర్హులైన పలువురుకు కుల, జనన మొదలగు వివిధ రకాల సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎంఈఓ శైలజ, ఎంపీటీసీ మీనాక్షి, ఈవో పి ఆర్ డి సిరాజ్ ,ఏపీఎం, ఏ పీ ఓ పలువురు అధికారులు ప్రజా ప్రతినిధులు సచివాల యం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చుట్టు గుంట రామాపురం పంచాయతీ వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడుగా కొట్టే వేణునాధంరెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం: మండలం పరిధిలోని చుట్టుగుంట రామాపురానికి చెందిన కొట్టే వేణునాథ్ రెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదేశాలు మేరకు చుట్టుకుంట రామాపురం పంచాయతీ వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడుగా నియమితులయ్యారు ఈ సందర్భంగా వేణునాథ్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాపై నమ్మకంతో పంచాయతీ అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను పంచాయతీలో పార్టీ బలోపేతానికి 2024 లో సారస్వతిక ఎన్నికల్లో మోహిత్ రెడ్డి విజయానికి కృషి చేస్తానన్నారు.

..... శ్రీవారి ఆశీస్సులతో ......

శక్తివంతమైన దేశంగా ఎదగాలి

- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

విశాలాంధ్ర - తిరుమల :భారతదేశం సుసంపన్నమైన శక్తివంతమైన దేశంగా అవతరించాలని శ్రీ వేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. గురువారం తెల్లవారుజామున ఆయన కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనం తరం శ్రీవారి ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ, "నా దేశ ప్రజలకు సేవ చేయడానికి నాకు మరింత శక్తినివ్వాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రార్థించిన్నట్లు తెలిపారు. శ్రీవారి ఆశీస్సు లతో దేశం త్వరలో అతిపెద్ద శక్తివంతమైన దేశంగా ఆవిర్భ విస్తుంది"

అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.దర్శనానంతరం రంగనా యకుల మండపంలో ఆయనకు వేదపండితులు వేదాశీర్వ చనం అందించారు. అనంతరం టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఓఎస్డీ రామకృష్ణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

సురక్ష ద్వారా లబ్ధి పొందాలి

- తహసిల్దార్ భార్గవి

విశాలాంధ్ర - బుచ్చినా యుడు కండ్రిక: మం డలంలోని కాటూరు, కంచన పుత్తూరు గ్రామ సచివాలయంలో గురువారం వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు ఆరణి విద్యానాథ్ రెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్య క్రమంలో తహసిల్దార్ భార్గవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం నిర్వహిం చడానికి ముందస్తుగా వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి సమ స్యలను పరిష్కరిం చడానికే సర్వేచేపట్టి సమస్యను పరిష్కరించ దానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చిందన్నారు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసి ధ్రువ పత్రాలు ప్రభుత్వ పథకాలకు అర్హ తతో పాటు ప్రభుత్వ సేవలకు సంబంధించి ఏవైనా పెండింగ్ సమ స్యలు ఉంటే పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా అందించే సేవలను ప్రజలకు ఉచితంగా అందించటానికి అన్ని రకాల ఛార్జీలను ప్రభుత్వంమే భరిస్తుందన్నారు ప్రభుత్వం ప్రారంభ దశలో అందించిన సంక్షేమ పథకాలకు సాంకేతిక లోపం వలన లబ్ధి చేకూరని వారికి ఈ సురక్ష కార్యక్రమం తో నవరత్నాలు పథకాలను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి నరసింహారావు, డిప్యూటీ తహసిల్దార్ శివయ్య,జే సిఎస్ కన్వీనర్ అందేన భాస్కర్ రెడ్డి, మణినాయుడు, రెవె న్యూ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, వ్యవసాయ శాఖ అధికారి భారతి, కంచన పుత్తూరు పంచాయతీ కార్యదర్శి,ఇందిరమ్మ సచివాలయం సిబ్బ ంది.వాలంటీర్లువైఎస్ఆర్సిపికార్యకర్తలుపెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

పివిపురంలో వైభవంగా గంగమ్మ జాతర ఉత్సవాలు

పట్టువస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలం, పివి పురం పంచాయి తీలో గంగమ్మ జాతర మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పి ంచారు. స్థానిక టీడీపీ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. యువకులు డప్పులు, బాణాసంచా మోతతో హోరెత్తించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆమెకు ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పులివర్తి సుధారెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమ లరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఉమాపతి నాయుడు, చేకూరి జనార్థన్ చౌదరి, కొట్టే నరసింహారెడ్డి, గిరినాయుడు, జయచంద్ర నాయుడు, డిల్లీ నాథ్ రెడ్డి,పి వి పురం నరసింహా రెడ్డి, త్యాగరాజు,డి హరిప్రసాద్, కొట్టే గిరిధర్ రెడ్డి కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తాగునీరు కోసం పరుగులు తీస్తున్నా విద్యార్థులు

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం బత్తల వల్లం గ్రామం ఉన్నత పాఠశాల నందు త్రాగునీటి కొరకు ఇబ్బంది పడుతున్న విద్యార్థులు.బత్తలవల్లం ఉన్నత పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు మధ్యాహ్నం భోజన సమయంలో త్రాగునీటి కొరకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తడ నుండి శ్రీకాళహస్తి వెళ్ళు రోడ్డును దాటుతూ తాగునీరు కోసం పరుగులు తీస్తున్నా విద్యార్థులు

బస్సు యాత్ర విజయవంతం చేయాలి

----- మాజీ యంయల్ఏ పాశిం సునీల్ -----

విశాలాంధ్ర-చిల్లకూరు: మండల కేంద్రం చిల్లకూరు లో ఈనెల 18న జరగబోయే భవిష్యత్తు కుగ్యారెంటీ-చైతన్య బస్సు యాత్ర విజయవంతం చేసేందుకు తీసుకోవలసిన చర్యలు, రూట్ మ్యాప్ మరియు ఏర్పాట్లు తదితర అంశాలను చర్చించే విషయం పై మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ గురువారం చిల్లకూరు కు వచ్చి కార్యాచరణ ప్రణాళిక ను రూపొందించాలని సూచించారు. స్థానిక నాయకులు తానంకి నానాజి , చిల్లకూరు పట్టాభిరెడ్డి , కొండా రామచంద్రారెడ్డి, రామ్మూర్తి మరియు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నెలటూరు చిరంజీవి లతో సమావేశం అయ్యారు. అందరితో కలసి రూట్ మ్యాప్ పరిశీలించారు. ఇటీవలే జరిగిన నారా లోకేష్ యువగళం విజయవంతం చేసిన విదంగానే అందరి సమన్వయం తో , సమిష్టిగా క్రుషి చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితులు మరియు శ్రేయోభిలాషుల మద్దతు తో ఘనంగా నిర్వహించాలని పాశిం పిలుపునిచ్చారు.

భారతీయ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు గానాగార్జున యాదవ్

విశాలాంధ్ర - రామచంద్రాపురం : తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం రామచం ద్రాపురం మండలం అనుపల్లి గ్రామానికి చెందిన నాగార్జున ను భారతీయ యాదవ మహాసభ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా ఎంతో నమ్మకం ఉంచి ఈ బాధ్యతను నాకు అప్పగిం చినటువంటి, భారతీయ యాదవ మహాసభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు అప్పలరాజు యాదవ్ గారికి మరియు నాకు కృషిచేసిన ఆత్మీయులు వెంకటరమణ యాదవ్ అన్న కి మరియు మిగిలిన వారందరికీ కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాపై ఉంచుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నేను చేయవల సినటువంటి అన్ని కార్యక్రమాలను అంతఃకరణ శుద్ధితో నిర్వర్తి స్తానని ఈ అవకాశం ఇచ్చినటువంటి పెద్దలకు మరొక మారు కృత జ్ఞతలు తెలియజేసుకుంటున్నానన్నారు

పచ్చని పల్లెల్లో కార్చిచ్చు పెట్టొద్దు

---- టీడీపీ నేత రాంబాబు ----

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రాజకీయ అక్కసుతో పచ్చని పల్లెల్లో కార్చిచ్చు పెట్టొద్దని టీడీపీ నేత రాంబాబు అధికారపార్టీ నేతలకు సూచించారు. కక్ష సాధింపుల కోసం దిగజారుడు రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. టీడీపీ నేత రాంబాబు గురువారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియోజకవర్గంలో టీడీపీ నేతలపై దాడులు ఎక్కువై పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ దుర్బుద్ధితో టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళ హస్తిలో నీతి రాజకీయాలకు నిఘంటవులా ఉన్న నాపైనే స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నాలుగు అక్రమ కేసులు పెట్టడం ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు. శ్రీకాళహస్తిలో మన్న వరంకు నేర చరిత్ర లేదన్నారు. ఆ గ్రామ నివాసి అయిన మా కుటు ంబానికి ఆ నేపథ్యం లేదన్నారు. అయితే తమపై రాజకీయ కుట్రతో అట్రాసిటీ, హత్యాయత్నం, అధికారుల అటకాయింపు, లిక్కర్ కేసు లు పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నాలుగు చార్జి సీటుల్లో మా ప్రమేయం లేకున్నా నా పేరు, అల్లుడు పేరు అదర్స్ పేరిట చేర్చి అక్రమ కేసులు పెట్టారంటూ వాపోయారు. బొజ్జల పాలనలో ప్రజా స్వామ్య బద్ధంగా పాలన సాగేదనీ, కానీ వైసీపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ వ్యవస్థలను చేతుల్లో పెట్టుకుని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమె త్తారు. ఎన్నికలను దొడ్డిదారిన గెలవాలన్న కాంక్షతో స్థానిక ఎమ్మెల్యే తన ఇంట్లో లిక్కర్ కేసులు, చలపతి నాయుడు, బత్తిరెడ్డిపై దాడులు చేయించాడని ఆరోపించారు. ప్రతి పక్షమన్నదే లేకుండా చేసేందుకు చేస్తున్న ఈ తరహా కుట్రలు మనుగడ సాధించవన్నారు. మెరుగైన ప్రజా తీర్పుతో ఎమ్మెల్యేగా గెలిచిన మధుసూదన్ రెడ్డి నీతివంతమైన రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని హితవు పలికారు.

కొత్త ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు మండలం రాజగోపాలపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభించారు.గురువారం జగనన్న సురక్ష క్యాంపు కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ మధురాజు ఆధ్వర్యంలో , చెరివి విద్యుత్ శాఖ ఏఈ వెంకటస్వామి పర్యవేక్షణలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్కు కొబ్బరి కాయ కొట్టి ఆన్ చేశారు.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీరెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,గ్రామ సచివాలయ కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజం య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ వ్యవసాయ రంగంతో పాటు గృహ అవసరాలకు నాణ్యమైన విద్యు త్తును సరఫరా చేస్తున్నామన్నారు.విద్యుత్తు పంపిణీలో ఎక్కడ అవస రమైతే అక్కడ కొత్త ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను మెరుగుపరుస్తున్నట్టు ఆయన గుర్తు చేశారు.వ్యవసాయ రంగానికి రైతులకు మీటర్ల బిగింపు పై ఎలాంటి అపోహలు వద్దన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్‌రెడ్డి,గురునాథం,చిన్న,బందెలసురేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



ప్రతి ఆటో డ్రైవర్‌కు వాహన మిత్ర రూ.10వేలు ఇవ్వాలి

ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కేతారి.రాధాకృష్ణ డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక బైరాగి పట్టెడ గంధమనేని శివయ్య భవన్ నందు తిరుపతి ఆటో వర్కర్స్ యూనియన్ ముఖ్యుల సమావేశం ఎస్. సురేష్ అధ్యక్షతన జరిగినది.ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి కె. రాధాకృష్ణ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. శివ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఆటో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తాను అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క డ్రైవర్ కు వాహన మిత్ర పేరుతో పదివేల రూపాయలు అకౌంట్‌లో వేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే ఓనర్ కం డ్రైవర్ కు మాత్రమే పదివేల రూపా యలు ఇస్తున్నారని ఆటో కూడా కొనుక్కోలేని నిరుపేదలైన డ్రైవర్లకు మొండి చేయి చూపించడం సరైనది కాదన్నారు అదేవిధంగా ఈ నెల 25వ తేదీన జిల్లా ఆటో యూనియన్ మహాసభలు ఇక్కడే జరుగుతున్నాయని ఈ మహాసభలు ఎంతో ప్రార్థన కలవని జిల్లాలోని ప్రతి ఒక్క ఆటో డ్రైవరు ఓనరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర కార్యదర్శి ఎం .వెంకటేష్ మహిళ ఆటో యూనియన్ నాయకురాలు బి. ప్రమీల. శంకర. భూపాల్. భాస్కర తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాదారులకు న్యాయం చేస్తాం: ఎమ్మెల్యే చెవిరెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి అర్బన్ మండలం ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ పరిధిలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం కింద పట్టాలు పొందిన ప్రతి ఒక్క లబ్దిదారుకు అతి త్వరలో న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం సాయంత్రం తిరుమల నగర్ కు వచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మహిళలు తమకు పట్టాలు ఇచ్చినా స్థలం చూపలేదన్నారు. ఆ విషయంపై ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ చిందేపల్లి వద్ద ఇంటి పట్టాలు ఇచ్చిన తర్వాత అక్కడి స్థలం యజమాని పిటిషన్ వేశారని, కోర్టు స్టే వల్ల అధికారులు స్థలం చూపలేక పోయారని వివరించారు. అయితే ఇదే విషయంపైన జిల్లా కలెక్టర్ తో మాట్లాడి చంద్రగిరి నియోజక వర్గ పరిధిలోని జగనన్న లే అవుట్లు (శానంబట్ల, ముంగిలిపట్టు, ఏజీ పల్లి ప్రాంతాలు)లో ఇప్పించే ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు. వీలైనంత త్వరగా ఇంటి పట్టాలు పొందిన వారందరికీ న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విద్యుత్ సరఫరా సరిగా లేదనడంతో అక్కడే ఉన్న విద్యుత్ శాఖ ఏఈ కొత్త ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పడంతో సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. అడగకుండానే అన్నీ చేస్తున్న తాను ఏమి అడిగినా చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. మోహిత్ రెడ్డిని చెవిరెడ్డి బిడ్డగా కంటే మీలో ఒక్కనిగా, మీ బిడ్డగా ఆదరించాలని విజ్ఞప్తి చేయడంతో అక్కడి మహిళలు తప్పకుండా గెలిపిస్తామని చప్పట్లతో తమ మద్దతు తెలిపారు.

వేలల్లో బోగస్ ఓట్లు ... ప్రజాస్వామ్యానికి తూట్లు...

చంద్రగిరి పట్టణంలో సమస్యలు వెల్లువ - ఇంటి ఇంటి ప్రచారంలో పులివర్తి సుధారెడ్డి ధ్వజం

విశాలాంధ్ర -చంద్రగిరి : సార్వత్రిక ఎన్నికలకు సమ యం దగ్గర పడుతున్న కొద్దీ నియోజకవర్గంలో వేలకు వేలు ఓట్లు పుట్టుకొస్తున్నాయని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి ధ్వజమెత్తారు. గురువారం 2వ రోజు చంద్రగిరిలోని పాతపేట, రెడ్డివీధుల్లో ఇంటి ఇంటి ప్రచారాన్ని పార్టీ నేతలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, యువత ఆమెకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పులివర్తి సుధారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజల్లో మార్పు కనిపిస్తోందని ఏ ఇంటి గుమ్మం తొక్కిన ప్రజలు ఆత్మీయంగా పలకరిస్తున్నారని అన్నారు. వారి బాధలు చెప్పుకుని ఈసారి పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలుపించుకుంటామని భరోసా ఇస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఏ బూత్‌లో చూసినా దొంగఓట్లు ఇబ్బడిముబ్బడిగా చేరుస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని పులివర్తి సుధారెడ్డిమండిపడ్డారు. ఇక టీడీపీ సానుభూతి పరుల ఓట్లపై ఎలాంటి ఫిర్యాదులు లేకపోయినా నోటీసులు ఇవ్వకుండానే తొలగించేస్తున్నారన్నారు. బోగస్ ఓట్లపై ఇప్పటికే కేంద్ర,రాష్ట్ర ఎన్నికల సం ఘానికి, కలెక్టర్, ఆర్డీవో లకు ఫిర్యాదు చేశామని అన్నారు. క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని లేకుంటే సుప్రీం కోర్టు మెట్లు ఎక్కేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. అలాగే పెరిగిన, పెరుగు తున్న విద్యుత్ చార్జీలు, డ్రైనేజీ సమస్యలు, వీధిలైట్లు, దోమల బెడద సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు ఆమె పేర్కొన్నారు. అన్ని సమస్యలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారం చూపుతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్ : అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అంది స్తున్న ఘనత ఒక్క వైకాపా ప్రభుత్వం మాత్రమేనని నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, నాయుడుపేట మండల జెసిఎస్ కన్వీనర్ ఒట్టూరు కిషోర్ యాదవ్ లు అన్నారు. గురువారం మండల పరిధిలోగల గొట్టిపోలు గ్రామం సచివా లయంలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.వాలంటీర్లు గృహసారథులు ప్రతిగడపకు వెళ్లి సర్టిఫికెట్లు అవసరమైన వారి నుండి వివరాలు సేకరించి వారికి సర్టిఫికెట్లను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వం ఓవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూనే మరోవైపు అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు.పేదలకు మేలు చేయడం కోసం నవరత్నాలు పథకాలను 100 శాతం అమలు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించి రాష్ట్ర అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం

త్వరలో తిరుపతి ఇంటర్ మోడల్ స్టేషన్ నిర్మాణం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతిలో గురువారం తిరుపతి, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు జాతీయ రహదారుల పనులను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో తిరుపతి జిల్లాలోని చిల్లకూరు క్రాస్ నుంచి తూర్పు కనుపూరు నాలుగు లైన్ల రహదారిబీ తూర్పుకనుపూరునుంచికృష్ణపట్నంపోర్ట్‌దక్షిణగేట్ వరకు 6 లైన్ల రహదారి నిర్మిస్తారన్నారు.

చైతన్య రథయాత్రలను విజయవంతం చేద్దాం

------ తెలుగుదేశం పార్టీ పిలుపు ------

విశాలాంధ్ర - తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు తిరుపతి జిల్లాలో 14న తిరుపతి , 15 న శ్రీకాళహస్తి , 16 న సత్యవేడు , 17 న సూళ్లూరుపేట చివరి రోజు 18 న గూడూరు నందు రథయాత్రలను నిర్వహించనున్నామని ప్రజలతో మమేకమై జరిపే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ ... తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహ యాదవ్ , ఊక విజయ్ కుమార్ , శ్రీధర్ వర్మ , సురా సుధాకర్ రెడ్డి , బుల్లెట్ రమణ , కృష్ణ యాదవ్ , మనోహర్ ఆచారి తదితరులు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మీడియా ముందు వీరు మాట్లాడుతూ స్థానిక తిరుపతిలో మొదటి రోజు 14వ తేదీ తిరుపతి నగర వీధులలో ఈ చైతన్య రథయాత్ర కొనసాగుతుందని , మధ్యాహ్నం పార్టీ కార్యాలయంలో విశ్రాంతి , అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు జీవకోన లో రచ్చబండ సభ ఉంటుందన్నారు.

గడప గడపలో 'లక్ష్మీ' కళ

- బొట్టు పెట్టి ఆహ్వానం పలుకుతున్న మహిళలు
- అంతులేని ఆదరణకు చేతులెత్తి దండం పెట్టిన చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: గడప గడపకు 'లక్ష్మీ' కళతో కరపత్రం చేతబట్టుకుని వచ్చావు.. ఉండమ్మా బొట్టు పెడతా.. నీ భర్త మా అందరినీ కంటికి రెప్పలా కాపాడుతూ అడగకుండానే అన్నీ ఇస్తున్నాడు.. నీ కుటుంబం నిండు నూరేళ్ళ చల్లగా బ్రతకాలి తల్లీ.. నీ బిడ్డను గుండెల్లో పెట్టుకున్నాం.. పది మందికి మంచి చేసే వాళ్లని ఎప్పటికీ మర్చిపోలేము.. తప్పకుండా నీ బిడ్డకు పట్టం కడతాం.. అంటూ తిరుమల నగర్ పంచాయతీ ప్రజలు గడప గడపలో ఆత్మీయ పలకరింపులై వచ్చిన చెవిరెడ్డి లక్ష్మీతో అక్కడి జనం ఆత్మీయతను పంచుకున్నారు.తిరుపతి రూరల్ మండలం తిరుమల నగర్ పంచాయతీ పరిధిలో గురువారం తిరుమల నగర్, జయశంకర్ కాలనీ, చెంచులక్ష్మి యానాది కాలనీ, తన కుటుంబ పట్ల ప్రతి గడపలో ప్రజలు చూపించే ఆదరణ, అభిమానంకు రెండు చేతులతో దండం పెట్టిన చెవిరెడ్డి లక్ష్మీ మీ ప్రేమ అనురాగం ఇలాగే ఉండాలని, తన బిడ్డను ఆదరించాలని అభ్యర్థించడంతో తప్పకుండా గెలిపిస్తామని మాట ఇచ్చారు.తిరుమల నగర్ పంచాయతీ పరిధిలో తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాలనలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఇంకా చేయాల్సిన పనులు గురించి తెలుసుకుంటూ చెవిరెడ్డి లక్ష్మీ గడప గడపకు వెళ్లారు.చెంచులక్ష్మి కాలనీలో పలువురు వృద్ధులు ఆమె వద్దకు వచ్చి జగన్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలే మీ బిడ్డకు శ్రీరామ రక్షగా నిలుస్తాయని ఆశీర్వదించడం విశేషం. గత ప్రభుత్వంలో ఫించన్ రావాలంటే ఆఫీసుల చుట్టూ తిరిగామని, జగన్ ప్రభుత్వం రాగానే మా ఇంటి వద్దకు వాలంటీరు వచ్చి ప్రతి నెలా 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగుల జీతం మాదిరిగా తమ చేతికి ఇస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఇంత మంచి చేసిన ఆయన సేవలు గుర్తించుకుంటామని, కరోనా సమయంలో కంటికి రెప్పలా కాపాడిన చెవిరెడ్డికి రుణపడి వున్నామని, ఆయన బిడ్డకు ఓటు వేసి రుణం తీర్చుకుంటామన్నారు. కాలనీల్లో తమ కుటుంబం పట్ల ప్రజలు చూపించే ప్రేమానురాగాలు ఎన్నటికీ మరువలేమని, తన బిడ్డను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత సేవ చేసేందుకు సిద్ధంగా వున్నామని చెవిరెడ్డి లక్ష్మీ అక్కడి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

'మహాశక్తి'కి తరలిరండి

-టీడీపీ మహిళా నేత చక్రాల ఉష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాల యంలో శుక్ర వారం నిర్వ హించనున్న 'మహాశక్తి' కార్య క్రమానికి తెలుగు మహిళలు తరలి రావాలని తిరుపతి పార్ల మెంటు తెలుగు మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష కోరారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు మహిళ విభాగం అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆధ్వ ర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హాజరవుతారని చక్రాల ఉష తెలిపారు. తిరుపతి పార్లమెంటు పరిధిలోని తెలుగు మహిళలు అందరూ ఈ 'మహాశక్తి' కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ఆమె కోరారు.